క్లుప్తంగా

పొదుపుతోనే ఆర్థిక స్వావలంబన



వార్షికోత్సవంలో సంఘం ప్రతినిధులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ కాలనీలో ఆదివారం శ్రీరామ రెడ్డి పొదుపు సంఘం ఐదోవార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు గొడెల్లి దామోదర్ రెడ్డి, అధ్యక్షుడు సూరెడ్డి నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఉప కార్యదర్శి లక్ష్మారెడ్డి, కోశాధికారి కొండకింది సురేందర్ రెడ్డి పర్యవేక్షణలో గడిచిన ఐదేళ్లలో పొదుపు వివరాలను పరిశీలించారు. మొత్తం 170 మంది సభ్యులు కలిగిన ఈ సంఘంలో పొదుపు పాటించి ప్రతిఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తామన్నారు. ఈ సంఘంలో సభ్యుల కోసం పలు రకాల స్కీమ్‌లు కూడా అందుబాటులో తీసుకొచ్చామన్నారు.

ఈదురు గాలులతో బొప్పాయి తోట ధ్వంసం



లేమూరులో నేలకొరిగిన బొప్పాయి తోట

కందుకూరు: మండల పరిధిలోని లేమూరులో శనివారం రాత్రి ఈదురు గాలులు, వడగళ్లతో కూడిన వర్షం ధాటికి గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి సాగు చేసిన బొప్పాయి తోట ధ్వంసం అయ్యింది. ఐదు ఎకరాల్లో సాగు చేసిన బొప్పాయి తోటలో దాదాపుగా సగానికి పైగా చెట్లు నేలకూలాయి. దీంతో ఆ రైతు లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు. కాగా ఈదురు గాలులతో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలి పంట నష్టం సంభవించినట్లు రైతులు తెలిపారు. ఈ విషయంలో ఉద్యాన శాఖ అధికారులు పంట నష్టం అంచనా వేయాలని కోరుతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి తదితరులు

కందుకూరు: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి సూచించారు. మండల పరిధిలోని నేదునూరుకు చెందిన పి శౌరీకి రూ.60 వేలు, కె సంతోషకు రూ.29,500, కె యశోదకు రూ.19,500, కె యాదిరెడ్డికి రూ.10 వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజకీయాల అతీతంగా అందరూ కలిసిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పి మనోహర్, యాదయ్య, ఎండీ సలావుద్దీన్, ఎస్ శ్రీధర్, ఎండీ నయీమ్ బేగ్, పి లక్ష్మణ్, ఎండీ ఇబ్రహీం, పి నాగేష్, ఎండీ మున్నా, ఎం ఆంజనేయులు, ఎం గణేష్, పరశురామ్, జగన్, ఎండీ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వనస్థలిపురం: ప్రగ్న, లాలిత్యం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరకాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ డా.వంశీమోహన్ మాట్లాడుతూ.. పేదలు, మురికివాడల్లో నివసించే వారికి ఉచితంగా వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి.కృష్ణ, డా.క్రాంతి, జీఎం బాలరాజ్, క్యాంప్ కోఆర్డినేటర్ మహేష్‌గౌడ్, ఆంజనేయులు, మహేష్, రామాచారి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.38, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్ రూ.18, దొండ రూ.18, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.17, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.08, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.10, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.28, మునగ రూ.23, కందగడ్డ రూ.85, బీట్‌రూట్ రూ.17, కీర రూ.23, బీన్స్ రూ.65, క్యాప్సికమ్ రూ.40.

ఆర్సీఐ రహదారిని విస్తరించేనా?

- ఆరు నెలలు గడిచినా ప్రారంభం కాని పనులు
- నిధులు మంజూరైనా ముందుకు సాగని వైనం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



విస్తరణ పనులు ప్రారంభం కాని ఆర్సీఐ రహదారి

పహాడీషరీఫ్: పహాడీషరీఫ్ నుంచి ఆర్సీఐ వెళ్లే రహదారి విస్తరణకు శంకుస్థాపన నిర్వహించి ఆరు నెలలు గడిచినా నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ఈ రహదారిపై ట్రాఫిక్ నెమ్మదించడంతో పాటు ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. పహాడీషరీఫ్ బైపాస్‌లోని ఎయిర్‌పోర్ట్ హోటల్ నుంచి ఆర్‌సీఐ కూడలి వరకు 150 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ కోసం రూ.34 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు గతేడాది నవంబర్ 30వ తేదీనా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు పూర్తయితే సాఫీగా రాకపోకలు సాగించాలనుకున్న వాహనదారులకు మాత్రం ఎదురు చూపులు తప్పడం లేదు.

ఎర్రకుంట రహదారికి..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శ్రీశైలం హైవేలో హైదరాబాద్ మహా నగరానికి చేరుకునే పల్లె వాసులకు ఆర్సీఐ దారి చక్కటి ప్రత్యామ్నాయంగా మారింది. సొంతూర్ల నుంచి నగర శివారుకు రావడం ఒక ఎత్తయితే..అక్కడి నుంచి నగరంలోని తమ నివాసాలకు చేరుకోవడం మరో ఎత్తు. ఈ నేపథ్యంలో 2016లో అందుబాటులోకి వచ్చిన ఈ రహదారి ఎంతో ఊరటగా మారింది. శ్రీశైలం హైవే రూట్‌లోని అచ్చంపేట, కల్వకుర్తి, ఆమనగల్లు, కడ్తాల్, కందుకూర్ పట్టణాల సమీపంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలలో ఎక్కువ శాతం కర్మన్‌ఘాట్, చంపాపేట్, మీర్‌పేట, బడంగ్‌పేట, అల్మాస్‌గూడ ప్రాంతాలలో నివాసం ఉంటున్నారు. వీరంతా 2016కు ముందు ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే (ఆర్‌సీఐ రహదారి మోకాళ్ల లోతు గోతుల సమస్య కారణంగా) పహాడీషరీఫ్, జల్‌పల్లి కమాన్, షాహీన్‌నగర్, ఎర్రకుంట, చాంద్రాయణగుట్ట, బాబానగర్, మిధాని, ఓవైసీ చౌరస్తాలా మీదుగా కర్మన్‌ఘాట్ వైపు స్తంభించిన ట్రాఫిక్‌లో ప్రయాణించాల్సి ఉండేది.

దశలవారీగా ఆర్సీఐ రహదారి పనులు

2015–16వ సంవత్సరం నుంచి ఆర్సీఐ రహదారి దశలవారీగా అధునాతనంగా మారుతుండడంతో ఈ రోడ్డును ఆశ్రయించే వాహనదారుల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. ఆర్‌సీఐ–బాలాపూర్ శివాజీ చౌక్ వరకు పలు దఫాలుగా విస్తీర్ణం దాల్చుకోవడం, శివాజీ చౌక్ నుంచి ఆర్సీఐ వరకు వన్ వే గా ఉన్న ఈ రహదారిని టూవేగా సైతం మార్చారు. దీంతో అప్పటి నుంచి వాహనాల సంఖ్య రెట్టింపయ్యాయి. బాలాపూర్ చౌరస్తా నుంచి ఆర్సీఐ కూడలి వరకు రోడ్డు విశాలంగా ఉండడంతో రాకపోకలు సాఫీగా సాగుతున్నప్పటికీ, ఆర్సీఐ కూడలి నుంచి పహాడీషరీఫ్ ప్రధాన రహదారి వైపు చేపట్టిన విస్తరణ పనులు పూర్తి చేస్తే వాహనదారులకు వెసులుబాటుగా మారనుంది.

> **వెంటనే ప్రారంభించాలి**
>
> రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్సీఐ రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి. రోడ్డు విస్తరిస్తే వాహనదారులకు సమయంతో పాటు ఇంధనం కూడా ఆదా అవుతోంది. ఈ రహదారి అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి నగరానికి ఈ దారిలోనే వెళ్తున్నారు. చాంద్రాయణగుట్ట వైపు ఏదైనా రోడ్ల మరమ్మతులు జరిగినప్పుడు ఆర్టీసీ బస్సులు సైతం ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి.
>
> – ఆంజనేయులు, వాహనదారుడు

సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ప్రతీ ఒక్కరు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ మల్లికార్జున కాలనీలోని పార్కులో ఆదివారం కాంగ్రెస్ వార్డు ఇన్‌చార్జి గోదా మాధవులు యాదవ్ సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సంపాదించిన దానిలో కొంత మొత్తాన్ని సమాజాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఖర్చు చేయాలన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీను, కృష్ణ, ప్రవీణ్, జయ ప్రకాష్, మాణిక్యం, వీరేశం, సత్తయ్య, వెంకటేష్ యాదవ్, శ్రావణ్, శ్రీధర్‌గౌడ్, సందీప్, రంజిత్, అక్షయ్, రజిత, జయ, శ్రీకాంత్, మల్లేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పండుగలు

నందిగామ: పార్టీలకతీతంగా పండుగలు నిర్వహించుకోవడం అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని చేగూరులో ఆదివారం మైసమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, నాయకులు శ్రీశైలం, ప్రభాకర్, రవీందర్, కృష్ణ, కుమార్, రాజశేఖర్, నర్సింహ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మున్సిపల్ పరిధిలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వేశ్వర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల చదువు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలన్నారు. ఆ దిశగా విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కళాశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల, ప్రిన్సిపల్ సాయి సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీలో విలీనం చేసేవరకు ఉద్యమం

- త్వరలో భారీ బహిరంగ సభ
- మహేశ్వరం జేఏసీ ఛైర్మన్ రఘుపతి



మాట్లాడుతున్న రఘుపతి

మహేశ్వరం: మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేసేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని కర్నాటి మనోహర్ కాంప్లెక్స్‌లో మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఫ్యూచర్ సిటీలో మండలాన్ని విలీనం చేస్తే కలిగే లాభాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు త్వరలో జేఏసీ ఆధ్వర్యంలోభారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేస్తామన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మహేశ్వరాన్ని మహా నగరంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం మండలంలోని 2 గ్రామ పంచాయతీలనే ఫ్యూచర్ సిటీలో విలీనం చేసి ఇంకా 28 గ్రామ పంచాయతీలను విలీనం చేయకుండా వదిలేశారన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ ప్రధాన కార్యదర్శి వర్కల యాదగిరి గౌడ్, గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్, సీనియర్ నాయకులు అంధ్యా నాయక్, ఎడ్మ మోహన్‌రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య, పోతర్ల సుదర్శన్, దత్తు నాయక్, జగన్‌రెడ్డి, సుభాష్, రమేష్, ఆనంద్ నాయక్ పలువురు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



తుక్కుగూడ: సర్దార్‌నగర్‌లో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్‌లో నేతల ప్రతిజ్ఞ



హుడాకాంప్లెక్స్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి

హుడాకాంప్లెక్స్: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు దేపభాస్కర్ రెడ్డి, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ భార్గవ్ రాములు హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహేందర్ యాదవ్, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చిక్కుళ్ల శివ ప్రసాద్, గుల్షన్, షఫీ, గంగమ్మ కిషోర్, యూనుస్, అజీజ్, సంతోష్ కుమార్, నాగరాజు, భాస్కర్, జంగారెడ్డి, చిన్నా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని, దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర చేస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం తుక్కుగూడ పురపాలిక వ్యాప్తంగా కొనసాగుతుంది. ఆదివారం పుర పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సమత, నాయకులు శివగళ్ల యాదయ్య, రాజుకుమార్, రాజు, ప్రశాంత్, స్వామి, రాజు, చంద్రశేఖర్, అరుణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వృథాగా నీటి తొట్టి

- తాగునీటికి ఇబ్బందులు పడుతున్న మూగజీవాలు
- పట్టించుకోని అధికారులు



రావిర్యాలలో వృథాగా నీటితొట్టి

తుక్కుగూడ: అసలే వేసవి కాలం. తాగేనీటికోసం ప్రతీ జీవి అల్లాడుతుంటాయి. అలాంటిది మూగ జీవాలకోసం ఏర్పాటు చేసిన నీటితొట్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. తుక్కుగూడ పురపాలిక పరిధిలోని పలు గ్రామాల్లో దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన తాగునీటి తొట్లు వృథాగా ఉన్నాయి. వీటిలో గత కొన్నేళ్ల నుంచి నీరు నింపక పోవడంతో పూర్తిగా చెత్త, చెదారంతో నిండిపోయాయి. కొన్ని నీటి తొట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్ని పాడైపోయాయి. రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూగజీవాలకు ఏర్పాటు చేసిన నీటి తొట్లలో తాగేనీటిని నింపించాలని పలువురు కోరుతున్నారు.

అక్రమ పార్కింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవు



భూపతి గట్టుమల్లు

హస్తినాపురం: అక్రమ పార్కింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భూపతి గట్టుమల్లు హెచ్చరించారు. విజయవాడ జాతీయరహదారిపై రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నం నేపథ్యంలో హయత్‌నగర్ నుంచి చింతలకుంట వరకు కొంతమేర ట్రాఫిక్‌కు అంతరాయం జరుగుతున్నా ఎప్పటికప్పుడు తమ సిబ్బందితో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూస్తున్నారన్నారు. విజయవాడ, నాగార్జున సాగర్ జాతీయ రహదారులపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని రహదారులపై అక్రమ పార్కింగ్‌లకు పాల్పడితే జరిమానాలు విధిస్తామన్నారు. చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తున్నామని, హస్తినాపురం జిల్లాపరిషత్ రోడ్డులో తెలంగాణ చౌరస్తా నుంచి టీకేఆర్ కమాన్ రోడ్డు వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులకు లేఖ రాశామని వారి సహకారంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

హోరేబు చర్చిలో విరామ బైబిల్ పాఠశాల

మలక్‌పేట: అక్బర్‌బాగ్ ఆంధ్రాకాలనీలోని హోరేబు ఆరాధన మందిరంలో ఈ నెల 22 నుంచి వచ్చేనెల 3 వరకు విరామ బైబిల్ పాఠశాల(వీబీఎస్) నిర్వహిస్తున్నట్లు పాస్టర్ బ్రదర్ గద్దం మోజెస్, చర్చి పెద్దలు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 7.30 నుంచి 10.30 వరకు దేవుని వాక్యం(బైబిల్)కథల రూపంలో, చేతి పనులు, పాటల ద్వారా ఆధ్యాత్మికముగా బోధిస్తారని తెలిపారు. 5 సంవత్సరాలు పైబడిన బాల బాలికలకు 11 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు.

కొత్తపేటలో 'గావ్‌చలో బస్తీచలో'

నాగోలు: బీజేపీ సీనియర్ నాయకులు బొల్గం యష్పాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేట డివిజన్‌లో నిర్వహించిన 'గావ్‌చలో బస్తీచలో' కార్యక్రమం నిర్వహించి భరత్‌నగర్ ఫేస్–2లో శ్రీ ముత్యాలమ్మ దేవాలయం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సరమయోధుడు యపట్ల బాలస్వామిని సన్మానించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గీతారెడ్డి, కొర్లపల్లి స్వామి, జంగయ్య, భాస్కర్, రాజేందర్, చెన్నయ్య, శ్రీనివాస్ నరసయ్య, శ్రీనివాస్ గౌడ్, రమేష్, వినోద్, వెంకట్, రాజు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

చేవెళ్ల: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని సామ రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవునిఎర్రవల్లిలో ఆదివారం ఆయన సొంత ఖర్చుతో మల్లన్న ఆలయం చుట్టూ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత రంగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ మానిక్యరెడ్డి, గ్రామస్తులు బక్కయ్య, చంద్రయ్య, శ్రీనివాస్, రాములు, శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు వినతి

వనస్థలిపురం: శ్రీ గాయత్రినగర్ కాలనీలో పార్కు, సంక్షేమ సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కార్పొరేటర్‌ను కలిసి పార్కు, సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చొరవ తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేనావత్ సూర్య నాయక్, చైతన్యరెడ్డి, గంగాధర్, బసవయ్య, శ్రీకాంత్ నాయక్, నాగేందర్, ప్రసాద్, సిద్ధయ్యన్ పాల్గొన్నారు.

దేవాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శ్రీకృష్ణదేవరాయనగర్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించనున్న ఆలయ త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామికి 108 కలశాలతో అభిషేకం, సంప్రోక్షణ సామూహిక కుంకుమార్చన, విష్వక్సేనారాధన, స్వస్తి పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, రక్షాబంధనం, మృత్యం గ్రహణం, అంకురార్పణం, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

వనస్థలిపురం: వనస్థలిపురం హుడా కాలనీ ఏ టైప్ క్వార్టర్స్‌లో పోచమ్మ అమ్మవారి దేవాలయం వద్ద కిరణ్‌జిత్ తల్లి భజన్ కౌర్ తూర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌రాజ్, రాంబాబుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సాగర్‌గౌడ్, చంద్రకాంత్‌గౌడ్, కాశీనాథ్ పాల్గొన్నారు.

జీసస్ బోధనలు మానవాళికి అనుసరణీయం



సందేశమిస్తున్న పాస్టర్ రెవరెండ్ ఆర్.భీముడునాయక్



హాజరైన క్రైస్తవులు

సైదాబాద్: కరుణామయుడైన జీసస్ బోధనలు మానవాళికి అనుసరణీయమని ఫెయిత్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఆర్.భీముడునాయక్ పేర్కొన్నారు. ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీలోని ఫెయిత్ బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గుడ్‌ఫ్రై డే రోజు శిలువపై మరణం పొందిన యేసుక్రీస్తు పునరుత్థానం చెందిన దిన పర్వదినమే ఈస్టర్ అని వివరించారు. యేసుక్రీస్తు చూపిన దయ, క్షమ, ప్రేమ గుణాలను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేట్ పాస్టర్ రెవరెండ్ ఆర్.మంజులా నాయక్ పాల్గొన్నారు.

మలక్‌పేట నియోజకవర్గ పరిధిలో..

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ ఆరాధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్ బాప్టిస్టు చర్చిలో జరిగిన ఈస్టర్ ఆరాధనలో పాస్టర్ రెవరెండ్ బోడ సాల్మన్, జూనియర్ పాస్టర్ శాంత్‌కుమార్, అధ్యక్షుడు లూకానందరావు, సభ్యులు పాల్గొన్నారు. మూసారంబాగ్ డివిజన్ కేటీనగర్ బేతనీయ చర్చిలో పాస్టర్ రెవరెండ్ సామ్యేల్ బైరపోగు ఈస్టర్ విశిష్టతను వివరించారు చర్చిల్లో క్రైస్తవులు సామూహికంగా యేసుక్రీస్తు స్తుతిగీతాలతో ఆరాధించారు. అనంతరం సర్వ మానవాళి సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

చేవెళ్ల అగ్నిమాపక కేంద్రం అధికారి రవీందర్‌రెడ్డి



యంత్ర పరికరాల ప్రదర్శన నిర్వహిస్తున్న ఫైర్‌స్టేషన్ అధికారులు, సిబ్బంది

చేవెళ్ల: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల అగ్నిమాపక కేంద్రం అధికారి (ఎస్ఎఫ్ఓ) ఎస్.రవీందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపకవారోత్సవాల ముగింపు సందర్భంగా కార్యాలయంలో అగ్నిమాప కేంద్రంలో ఉండే యంత్రపరికాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. వారంరోజుల పాటు పబ్లిక్ స్థలాల్లో, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, పరిశ్రమలు, సినిమా థియేటర్లు, కాలనీలలో ప్రజలకు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. చివరి రోజున కార్యాలయంలో ప్రజలకు అగ్నిమాపక కేంద్రంలో ఉండే యంత్రపరికాలు, వాటి ఉపయోగాల గురించి యంత్రాల ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవైనా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.